REG. No M 2185 REG No N 45

The First Telugu Bi-weekly in Andra Desa, The only Telugu News Paper for H E H The Nizam's Dominions

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపఁబడును

హైదరాబాదు—దక్కన్

107165

GOLAKONDA PATRIKA HYDERABAD Dn

సంపుటము ౪ } ప్రమోదూత నామ సంవత్సర పుష్య శు|| ౪ శనివారము 3-1-30 { సంఖ్య ౭౦

నాంపల్లి చౌరాస్తా దుకాణములు

ఆరోగ్యమునకు భంగకరములుగ నున్నవి

కల్లు, సారాయి కూరగాయలు, మాంసము, తిను బండారము దుకాణములన్నియు,ఒకదాని కొకటి ఒకటి విచ్చల విడిగా నున్నవి. బహిరంగ స్థలములలో నుంచుటచే దుమ్ము చేరుచుండును.

గౌరవ నీయులగు స్త్రీ పురుషులకును, శాకాహారులకును, నిర్భయముగ నడుచు పెట్టుటకు కష్టముగ నుండును. పురపాలక సంఘమువారి విద్యుచ్ఛక్తి దీపములా లేవు.

నగరాభి వృద్ధి సంఘమువారి గర్వభావము ఈ స్థితిలో నుండుటేల? పురపాలక సంఘమువారు శ్రద్ధ వహించెదరా?

రాష్ట్రమునందలి ఇతర స్థలములలో నెట్లున్నను, హైదరాబాదు పట్టణములో మాత్రము పైకమును వెచ్చించి స్థాయిపరచుటకు ప్రభుత్వమువారు [illegible] చేయుట యందే [illegible] గోడలను కట్టుట యందే ప్రయత్నము చేయుచున్నారు. పది సంవత్సరముల క్రిందట పట్టణమును చూచిన వారు మరల నిప్పుడు వచ్చినచో వీధులను గుర్తించుటయే వారికి కష్టతరమగునని చెప్పిన యతిశయోక్తి కాదు. ప్రజల ఆరోగ్యమునకు ఈ బహిరంగ మార్గములకంటె ముఖ్యతరమయినవి మరి కొన్ని యున్నవని ప్రభుత్వమువారు గ్రహించినట్లు కానబడదు. అవి ఆహార పదార్థములను సంరక్షించుట.

ప్రపంచ మంతటను కల్లు సారాయి మొదలగు మత్తు పదార్థములు వర్జనీయములనియు మాంసాహారము వారికి సైతము నిషేధింపబడక పోయినను అహింసా సిద్ధాంతము వలన నేమి ఇది ఆరోగ్యకరము కాదని నేమి మేధావులకు [illegible] అత్యుత్తమముగా పరిగణింపబడుచున్నది. [illegible] మాంసాహారులు శాకాహారులకు గౌరవము నిచ్చుచున్నారు. నాగరిక దేశము లందలి వారెట్లుండినను పోయి మాచినచో సకల జనులకు [illegible] కన్నుల పండువుగా నుండు ఫల పుష్ప, కాయగూరలదుకాణము లందరికి కనబడునటుల ప్రథమ స్థానము నాక్రమించి యుండుట కానగును. దీనిని కోరినవారే ప్రత్యేకముగా వెళ్లి తెచ్చుకొనుటకై మాంసపు దుకాణములు వేరొక భాగమున ప్రత్యేక స్థలమునందు వెనుకగా నుండు నట్లేర్పడియున్నవి. హైదరాబాదు వాస్తవ్యులు ఈ పద్ధతి ననుసరించి గోమతో సెంటరూ మీదను పోయి నప్పుడు [illegible] మార్కెట్టును చూచి యుండి నచో వారికి బోధపడగలదు. "మాంసము తన్నంతమాత్రమే మూయ వలెను, తెరిచి మెలిలో చేసుకొనవలెనా?" యను సామెతయందరికి తెలిసినదే. ఇదే యెరింగి యీ విషయము గూర్చి పురపాలక సంఘమువారు కొన్ని కట్టుబాటులు చేసి సదా జాగ్రత్త పుచ్చుకొను చున్నారు.

అదియేమి పాపకర్మమో గాని హైదరాబాదు పట్టణములో కల్లు సారాయి మాంసములు స్వేచ్ఛగా విక్రయించబడు సందులయందు [illegible] గూడ నివి ప్రజలకు స్వాగత మిచ్చుచున్నవి. ఆహార పదార్థముల గురించి నేమి విచారించుచున్నారో ప్రభుత్వమువారికే యెరుక. ఈ విషయములకు సహాయులు [illegible] కలది ఉదాహరణారము వారి దృష్టిని క్రొత్త నాంపల్లి [illegible] ముఖ్యమును. ఏలనన ఇది ఇప్పుడు అత్యుత్తమముగా పరిగణింపబడి [illegible] గర్వపడదగినదిగా నున్నది.

నాంపల్లిలో ప్రవేశించుటకు [illegible] చౌరస్తాలోనే ప్రత్యేకముగ పక్కనుండి వచ్చిన [illegible] నుండి వచ్చినగాని కానరాదు. ఇచ్చటకు పెద్ద రోడ్డు కలియుచుండు స్థలములకు ప్రొద్దుటి నుండి సాయంకాలము దృశ్యము నెట్టుల వర్ణింప [illegible] కన్నది. సహాయము మొదటిది. పాదచారులకు [illegible] వచ్చి చూచిననే బోధపడగలదు. కల్లు సారాయి మాంసపు భాజనపు వంటకములు మిఠాయి యితర తిను బండారపు దుకాణములన్నియు నొకటి నానుకొని ఇంకొకటి విచ్చల విడిగా నున్నవి. అప్పుడప్పుడు మేకల వధ [illegible] జరుగుచుండును. ఒక వ్యాపారము మీద గాలి [illegible] దుమ్ములు వేరొక పదార్థము మీదికి నిరర్గళముగా పోవుచుండును. అన్నియు బహిరంగ స్థలమునందు నుంచబడుచున్నవి మద్యశాలకు ముందున్న. సరకే [illegible] విన్నవాడు లేక కొన్ని, ఈ స్థలమును జ్ఞానముతో [illegible] కొంత బోధపడగలదు. ఒక [illegible] కానరాక [illegible] [illegible] ప్రజలు [illegible] దుకాణములలో [illegible] సాధారణముగా [illegible] [illegible] కల్లు సారాయి దుకాణములలో [illegible] [illegible] [illegible] దుకాణదారులు [illegible] క్రొత్త [illegible] [illegible] ఈ [illegible] మాంసపు దుకాణము [illegible] సారాయి [illegible] [illegible] సహాయము [illegible] కొంత తగ్గినది.

శోచనీయము! ఒక గౌరవనీయు డగువాడు ఒక శాకాహారి, ఒక మానవుడు [illegible] స్త్రీ [illegible] [illegible] పెట్టుటకు వీలులేదు [illegible] కుటుంబముల స్త్రీలను [illegible] [illegible] [illegible] తిటసించినది. [illegible] మునిగిపోవు [illegible] [illegible] ఈ సాంఘిక దౌర్భాగ్యము [illegible] [illegible] కోలాహలము, ఎల్లప్పుడు [illegible] [illegible] [illegible] పోలీసువారు [illegible] [illegible] [illegible] వారికి [illegible] [illegible] ఏమనుకొందురు?

ఈ దృశ్యమును సహింపలేక, కొంతకాలముగా [illegible] నుండి, [illegible] ఎటులనో నాంపల్లి నుండి బయటపడవలెనని కోరుదురు. ఇప్పుడు ఈ మార్గమును గూడ ఒక [illegible] [illegible] సహాయము చేయుటకు పురపాలక సంఘము వారు [illegible] చేసినారు.

మునిసిపాలిటి. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] సాధారణము [illegible]

హైదరాబాదు నగరాభివృద్ధి కమిటీవారు ఈ విషయములను పరిశీలించి, ఆరోగ్యకరమైన పద్ధతులమీద మార్కెట్టుల నేర్పరచి, ఇతర దుకాణముల కట్టుబాటులలో నుంచెదరని నమ్ముదుము. ప్రతి పట్టణము యొక్క నిజస్థితి తెలుపు [illegible] సహాయము చేయుదురని నమ్ముచున్నాము. [illegible] [illegible] నిత్యావసర పదార్థములు దొరకుట జనుల ఆరోగ్యమునకు ముఖ్యావసరము.

(ప్రేక్షకుడు)

నిజాం ప్రభువు

జన్మదినోత్సవ సంచిక

విషయసూచిక

చిత్రపటములు

౧ విహారదంపతులు ౨ నిజాం ప్రభువు 3 నిజాం రాష్ట్ర భూపటము

ప్రతిఆంధ్రుడు తప్పక చదువవలసిన విషయములెన్నో గలవు వెల ౦–౪–౦ లు మాత్రమే ½ అణాలు టపాబిళ్లలు పంపిన బుక్కుపోస్టుగా పంపబడును

గోలకొండపత్రిక, తూప్రా‌ణబజారు, హైదరాబాదు దక్కను

కలరా కలరా

ఏ వైపున కలరా వ్యాపించిన, కాని పరమేశ్వరుని కృపవలన

జిందాతిలస్మాత్

దానితో నెటు పోటీ చేయుచున్నదో చూడుడు

[illegible] గారు ఇట్లు వ్రాయుచున్నారు —

[illegible] కలరా [illegible] జిందాతిలస్మాత్ [illegible] ఔషధమును [illegible] ఆరోగ్యమును [illegible]

[illegible] ఇట్టి వ్యాధులకు [illegible] జిందాతిలస్మాత్ [illegible] ఈ వ్యాధి [illegible] తెలుపుచున్నాము [illegible]

కార్ఖానా జిందా తిలస్మాత్

Zinda Tilasmath

కాచిగూడ, హైదరాబాదు (దక్కను)

స్థాపితము

ఆంధ్రా బ్యాంక్ లిమిటెడ్ 1923

హెడ్ ఆఫీసు మచిలీపట్టణము శాఖలు కాకినాడ హైదరాబాదు దక్కను

కరెంటు ఎకౌంటు రూ 100 అంతకుపై మొత్తములతోను తెరువ వచ్చును జనవరినుండి జూను వరకు సం॥ నకు రూ 21/2 ⁒, జూలై నుండి డిసంబరు వరకు సం॥ నకు 2 ⁒ వంతున, నెలసరికనీసపు నిలువ మొత్తములపై వడ్డీయివ్వబడును హాలీఎకౌంట్లమీద జూలై నుండి డిసంబరుతో అంత్యమగు ఆరునెలలకు వడ్డీఇవ్వబడదు ఒక్కొక్కరిపేర ఒకహాలీ ఒకకల్దార ఖాతా తెరువ వచ్చును

సేవింగ్సు బ్యాంకు ఎకౌంట్లు రూ ౧తో తెరువవచ్చును కల్దారు ఎకౌంట్లపై నూటికి సం॥ నకు 4½, హాలీ ఎకౌంట్లపై నూటికి సం॥నకు రూ 4చొప్పునను, ప్రతినెలకెవ తేదీ మొదలు మాసాంతములోగా, రూ 3000 లకు మించక నిలువయుండు కనీసపు మొత్తముపై వడ్డీఇవ్వబడును ఒక్కొక్కరి పేర ఒకహాలీ ఒకకల్దార్ ఖాతా తెరవవచ్చును

ఫిక్సెడ్ డిపాజిట్లు రూ 5000 వరకూ ఒక సంవత్సరమునకు 4½% ఇవ్వబడును. ఇంతకు మించిన మొత్తములకు గాని సంవత్సరముకన్న ఎక్కువ కాలము నిలువ యుంచబడు మొత్తములకు గాని ఇవ్వబడు రేట్లువివరము, బ్యాంకునందు తెలిసికొనవచ్చును.

బ్యాంకు ఆదివారము తప్ప ప్రతిదినము 9 గంటలు మొదలు 3 గంటలు }
శనివారము 9 గంటలు మొదలు 1 గంట } వరకు తెరచి యుండును.

డి. ఎస్. శాస్త్రి ఎం.ఏ. సర్ట్. ఎ. ఐ. బి. సెక్రెటరీ

ఎల్. ఎమ్. ఎస్. విజయరం ఏజంటు

కేసరి-రత్నత్రయము.

లోధ్ర

గర్భాశయ రోగనివారిణి.

స్త్రీలకు గలుగు బహిష్టునొప్పి, బహిష్టి [illegible], తెల్లబట్ట, [illegible] గర్భము, సంతానహీనత, రక్తహీనత, మలబద్ధకము, [illegible], [illegible], ఆరచేతులు మంట మొదలగు స్త్రీ వ్యాధులను కుదుర్చును

పెద్దబుడ్డి రు 2–0–0 చిన్నది రు 1–10–0

అమృత్

రక్తశుద్ధి ద్రావకము

ఇదిరక్తహీనత మలబద్ధకము, అజీర్ణము [illegible], పోషకత్వము, మేహవ్రణములు, [illegible] కడుపులో మంట మొదలగువ్యాధులను నివారించి [illegible] కాంతిని ముఖమునకు తేజస్సును యిచ్చును

పెద్దబుడ్డి రు 2–0–0 చిన్నది రు 1–[illegible]–0

ఆర్య

జ్వర నివారిణి. బుడ్డి 1–[illegible] రూ 1–6–0

కేసరికుటీరం, ఆయుర్వేద ఔషధశాల

Kesari Kuteerum Egmore, Madras.

రాత్రింబగలు మోటారు టాక్సీలు లభించును

కరీం మోటారు టాక్సీ

ఫో. న 2912 హైదరాబాదు స్టేషన్ నాంపల్లికోడు

సారస్వతమందిరము

మాతృప్రబోధము

(కోటమర్తి నాగేశ్వరశర్మగారు)

తనయా! నీవినయాది సద్గుణములం తత్ప్రీతిఁ గావించెగా
ని, నయంబొప్పగ నీదుసోదరుల మన్నింపంగ నూహింపవే
మనదావన్నియు, స్వార్జితంబొసఁగరా యయ్యా! యటంచంటినా
మనవాఁ ల్బాధింపుచు వస్తుతతిఁ మన్నింపరా! చాలురా!

దేశదేశాలు తిరిగి వి దేశవేష
భావలను నీవు బూన సంబరముకాదు
వాంఛలేను దేశసేవాభిలాష
బాటుపడి జన్మసార్థక పరచుకొనుము.

ఉ. పరదేశీయులఁ జూచి నీకు సుయశః ప్రాశస్త్యమున్నాసి దు
స్తరమోహాబ్ధిని మున్గి దేలుచున, నాదారిద్ర్యమున్నాపఁగా
నరయన్నోపవు మందబుద్ధి వినుమా న్యాయస్థమైనట్టిదే
సిరి సర్వస్వము నేటినుండియు స్వదేశీయంబులే యూహింపుమా.

ఆ బలలంచును గంధ చందంబునాడు
సన్నపాలిల క్లెలను సన్న జుట్టి
చాటుచున్నారు బిడ్డలు శక్తి నిపుడు
దేశమును బూను నీవు "స్వదేశీ" దీక్ష

సీ. కరము మోటైనదీ ఖాదీయటంచును
గనిపించు బోకుమ ముద్దు తనయ నీవు
చిరకాలమండదీ సరుకన్న దుర్భ్రమ
మనమునం దగయగ జందు తల్లి
విలువ మిక్కుటము నోపలని గావించుచు
చింత నేయకుమ కావ్య చిట్టి దండి
నగను తక్కువచూపు నిగనిగ లొప్పించు
తలపోత మానుమా చిలుకతండ్రి!

దేశ్యమియ్యది, దనికి దీటురాదు
పైమెఱుంగులగాంచి పరార్థ్యంబులైన
మాతృదేశీయ జనితముల యతిభక్తి
గారవించుము పెంపునం గౌరవంబు

జటప్రోలుసంస్థానప్రశంస

(కొప్పరపు సుబ్బారావు పంతులుగారు)

రోషనారా నాటకకర్తలును, గుంటూరు మిషన్ ట్రెయినింగ్ పాఠశాలా ప్రధాన పండితులును, అగు కొప్పరపు సుబ్బారావుగారు జటప్రోలు సంస్థానము దర్శించిరి. వారు శ్రీమతి సురభి వేంకట రత్నమాంబ మహారాణిగారిని సంబోధించుచు వ్రాసిన పద్యములనుండి కొన్ని ప్రకటింపబడినవి. గో. సం.)

పుడమిని రాజులకొక్కటి యొకయి పుట్టిలేదే,
పుడమిని కొత్తకొయ్యి రాజులు పుట్టి; రంచుఁ
దెలుపు సైరెడవధర్మ సూక్తికి, న్యాయముగ
వ్యాఖ్య నిర్మించితమ్మ! నీ పాలనమున.

క. తాను జలపెట్టినట్టి యుప్పేనుపు బనుల
నొక్కటయు నిర్వక పూర్తియొనరించితివి
తల్లి! సిద్ధిని భర్తకు యెంద్రపురినింక
శాంతిని వహియించి వెలఁగు నిజము!

సీ. అలమహారాష్ట్ర రాజ్యమ్మునేలిన యహ
ల్యాబాయి! మీవంటి యతివకాదె!
అలఝాన్సి రాజ్ఞియై పెరుగొన్న యల
క్ష్మీబాయి! మీవంటి మెలతకాదె!
అల బుందేల్ ఖండరాట్ప్రాదేశ్యమైన యదు
ర్గావతి మీవంటి గరితకాదె!
అలబిజాపుర రాజ్యమై కీర్తిగన్నట్టి
చాందబీ మీవంటి చానకాదె!

వారువారు పాలించిన వానికన్న,
నమ్మ జటప్రోలు చిన్నదే యగును గాక,
దయకు, ధర్మంబునకు, రాజ్యదక్షతకును,
చిన్నపెద్ద విభేదంబు సేయ తగదు

ఉ. నిరుపమమై నివాసమయి, నిర్మలమైన యొడ్డారియందు, నిం
డారు సరస్సువోలె కనులారఁగఁ గంటిని, తల్లి! మాతృభా
షారతి, స్వాజనప్రియము, నిజ శ్రీపతిపూజ, భక్తి గం
భీరయశంబు పొంపెసఁగు మీ ఘనరాజ్యము నీనిజాములో.

ఆంధ్ర భోజనాగార భీమా జోహారు!

(కృష్ణకుమారి ముత్తుశ్రీ, ...పురము)

కా. మహాంబోధిఁ గట్టివైచిన సేని
వావక బ్రతికిన సత్యధర్మ!
ఘన జరాసంధు నిశ్చిత్తొవరించి
... ముక్కలీడ!
పూర్వ హిడింబుని జంపించి తొక్కులు
పెళపెళ విరచిన బిరుదుకాడ!
... చండదుశ్శాసను
గుండె వెకల్చిన దండిమగడ!

లడ్లు, కేసరిభాత్, బూంది, హల్వా, లౌజు
బజ్జి, తైరువడే, త్యాదిప బలిసైర్య
మార్గణోద్దండ జఠరాభీమా! జోహారు!
ఆంధ్రభోజనాగార భీమా! జోహారు!



బహిరంగలేఖ

దేశభక్త ధర్మవీర మహనాయకు గారి

సన్నిధిలోకి

మహాశయా!

తామిటీవల సనాతనధర్మ సంరక్షణార్థము చేయుచున్న తీవ్ర ప్రయత్నములను శ్రద్ధాభక్తులతో కనిపెట్టుచున్నవారలలో నేనొకడను. అందు ముఖ్యముగ పండిత కేశవరావుగారు శాసనసభయందు ప్రవేశపెట్టిన వితంతుద్వివాహశాసనకు ప్రతికూలప్రచారముచేయు గడంగుట తమకు ప్రాచీనాచారములందు గల పట్టుదలను వెల్లడిచేయుచున్నది. కాని ఈ పట్టుదల ఎంతకాలము నుండి కలిగినదనునదయే ప్రశ్న. దిమాసముల క్రిందటనే నాగపూరుయందు జరిగిన ప్రథమాంధ్ర మహాసభయందు తామీ క్రిందివిధముగ తీర్మానము ప్రవేశపెట్టియున్నారు. నిజామురాష్ట్రములో పునర్వివాహిత స్త్రీలవలన గలుగు సంతతియొక్క వారసత్వపు హక్కుల సంరక్షణకొరకు ప్రభుత్వమువారొక శాసనము గావించుట అవసరమని ఈ మహాసభవారు భావించుచున్నారు.

ఈ తీర్మానము ప్రతిపాదించు సందర్భమున పునర్వివాహము శాస్త్రసమ్మతము గాదని సుమారు గంటన్నర కాలమువరకుపన్యసించి తమ ప్రతికూలపక్షవారగు వెంకటేశ్వరగుప్త మొదలగువారిని ఓడించిన సంగతి అసభకరు చెందిన ప్రతివ్యక్తికిని తెలియును. ఏబది సంవత్సరముల యనుభవము వలన పునర్వివాహిత స్త్రీలకు కలిగిన సంతానమునకు వారసత్వపు హక్కులు ప్రభుత్వముచే అంగీకరింపచేయుట అవసరమని తెలంచిన తాము పదిమాసములైన గడవకమునుపే అభిప్రాయమును మార్చుకొనుటకు మన సమాజమందు ఏమి మార్పులు కలిగినవో దెలుప గలరా? తామీశాసనమును ప్రతికూలించుటతో విరమించిన బాగుండెడిది. కాని పునర్వివాహమే శాస్త్రసమ్మతమని ఋజువుపరచి స్వవచనవిఘాతము కలిగించుకొనుటకు మితిమీరిన తంటాలు పడుచున్నారు. ప్రతిసంవత్సరమునకు కాదు ప్రతిదినమునకు మారిపోవుచున్న తమ అభిప్రాయములను చూచి ప్రజలు తమయందు విశ్వాసము గోలుపోవుచున్నారని తెలుసుకొనుట యుక్తమము.

ఇంతకు దిక్కుమాలిన వివాహము చేయదలచుకొను వితంతువులపైననా తాము దాడివెడలినది తమరి ప్రతికూలప్రచారమనగా "శాస్త్రార్థము"వలన ఇదివరకే బలహీనముగ నున్న హిందూసమాజమెటుల చీలిపోవుచున్నదో గమనించితిరా? దేశభక్తి ధర్మవీరులను సార్థకనామములచే ప్రసిద్ధిగాంచిన తాము ఈ సందర్భమున అతివిచిత్రముగ ప్రవర్తించుట దేశముయొక్క దురదృష్టము, ఇంతకు తమరు అభిప్రాయమును మార్చుకొనినందులకు పైన ప్రబలకారణములున్న ఎడల జనసామాన్యమునకు వెల్లడిచేయుదురని యాశించి ఈ బహిరంగలేఖను వ్రాయుచున్నాను.

మరు ప్రత్యుత్తరమివ్వజాలకపోయినచో ఇదివరకే మీ చర్యలను అనుమాన దృష్టితో పరికించుచున్నవారి అపోహములను బలపరచినవారవ్వెదరు.

ఇట్లు
విధేయుడు
పి. రామారావు
హైదరాబాదు

మాలవ్యాగారు వైసు చాన్సెలరుగ నుండకూడదా?

ఇటీవల కాశీ హిందూ విశ్వవిద్యాలయమునకు అప్పుడల చేసిన గ్రాంటును గూర్చి ప్రభుత్వమువారు పునరాలోచించవలయునని సిండికేటువారు కోరగ పండిత మదనమోహన మాలవ్యాగారిని చాన్సెలరు పదవినుండి తొలగించిన గ్రాంటునుగూర్చి ఆలోచింపుదుమని ప్రభుత్వమువారు సూచించరట. దీనికి సిండికేటువా రంగీకరించలేదు. ప్రభుత్వమువారు మరల సూచించిన కొన్ని షరతులనుగూర్చి విశ్వవిద్యాలయమువారాలోచించుచున్నారని తెలియుచున్నది.

సూర్యాపేటలో పగటి దోపిడి

అప్పనములు హెచ్చు వడ్డీపై బీదవారికి అప్పులొసగుట

షరతుల ప్రకారము చెల్లించకున్న లాఠీ ప్రయోగించుట

(ఒక గ్రామ నివాసి)

కొందరు మహమ్మదీయులు సుమారు పది మాసములనుండి సూర్యాపేట తాలూకాలో వడ్డీ వ్యాపారము చేయుచున్నారు. వీరు కష్టము చేయకుండుట సాధారణముగా పఠానులని ప్రజలు వీరి భయంకరాకారము చూడగనే భీతిల్లుచుందురు. వీరి వ్యాపారము కలదు. ఇది సరిగా జరుగనట్టి యుండె. పట్టలవారిని చూడగనే గడగడ వణకుట్టియు కూలినాలి చేసుకొని జీవించు నిరుపేదలకు పుట్టియు బీద ఒకలతో సంబంధించి వీరు ఒక రూపాయి మొదలు మూడు రూపాయల వరకు అప్పు ఇచ్చెదరు. వీరి వడ్డీ రేటు నెలకు అయిదు రూపాయలకు ఒక రూపాయి అనగా నూటికి నెలకు ఇరువది రూపాయలు. ఇది తీసుకొన్నది మొదలు ప్రతిమాసము లోగా అసలు అందుకొని వడ్డీమాత్రము వీరికి చెల్లించవలెను. ఈ దినమునను అట్లు చేయనిచో మాసము గడవగనే దినములు చెల్లించుటకు లాఠీలు తీసుకొని గ్రామములకు సూర్యాపేట నుండి బయలుదేరెదరు. వెళ్లగనే దబ్బాయించి అవస్థ చేసి అగత్యముగ లాఠీప్రయోగము చేయుట చెపదెబ్బలు కొట్టుట మీసములు పట్టుకలాగుట మొదలగు కౌర్యములు చేయుదురు. ఆ కారణముచే వీరిబారినలు దిజాలక ఎంతో కష్టపడి పిమ్మట నష్టములన్న సరకులు అమ్మి వారికి పైకము ఇచ్చెదరు. అంతకును ఏమిలేనివారు వీరు రాకను చూడగనే దాగియుందురు లేదా ఎక్కడికైన పారిపోవుదురు. కాని ఈమధ్య వీరు వారంతటి కనుగొనుటకు రహస్యముగా గ్రామములలో ప్రవేశపరచుచున్నారు. అందువలన ప్రజలు కొందరు గ్రామముల విడనాడి గ్రామాంతరము వెళ్లుచున్నటుల తెలియుచున్నది.

వీరి కృత్యములు ప్రజలు వీరికి పెట్టిన పేరు వలననే గ్రహింపవచ్చును. వీరిని ప్రజలు "గుద్దుగోళ్లు" అనెదరు. ఇచ్చట గుద్దుగోళ్లు ఎల్లరకు తెలియును. వీరిట్టి కష్టపెట్టుచున్నను వీరివద్దకే అప్పునకు పోవుటకు కారణమేమను సంశయము గలుగవచ్చును. దీనికి ప్రజల బీదస్థితియు తెలివి తక్కువతనమే కారణము. వీరికి డబ్బు కావలసినప్పుడు సాహుకారుల వద్ద వెళ్లిన వారి స్థితినిబట్టి వచ్చినప్పుటలో లక్ష్యము చేయుటయో లేక ఒక్కొక్కసారి తక్కువ వచ్చినప్పుడయో జరుగును. అందుచే కష్ట సమయములలో సులభముగా అడిగినంత డబ్బిచ్చువారి వద్దకు ఈ బీదలు వెళ్లుచుందురు.

ఈ దోపిడి నల్లగొండ జిల్లాలో ఒక దేవరకొండ తాలూకా తప్ప అన్ని తాలూకాలలోను ప్రవేశించి ఈ దోపిడి వ్యాపారము జరుపుచున్నటుల తెలియుచున్నది. ఒక సూర్యాపేట తాలూకాలోనే సుమారు వేల రూపాయిలు వడ్డీకిచ్చినారట.

వీరి విషయమై సర్కారువారు శ్రద్ధ తీసికొనుచున్నటుల తెలియదు. హైదరాబాదు నగరమును దోపిడి నుండి తప్పించినటుల దయామయులగు ప్రభుత్వమువారు యీ బీదజనులను ఏ విదేశీయుల దోపిడినుండి తప్పించిన చాలమేలు చేసినవారగుదురు.

రవీంద్రకవి సమ్రాట్టు

అందరు నగరములలోను రవీంద్రనాథ టాగూరుగారు జబ్బుగానుండి [illegible] కాలక్షేపము చేయుచున్నటుల తెలియుచున్నది.

శ్రీ బదరీనాథ మెడికల్‌హాల్ నల్గొండ

శ్రీ మహాలక్ష్మీ సంపన్నులైన మోతీలాల్ కన్హయాలాల్ రాంచంద్ర (చందూలాల్) సేట్‌జీల సహాయము వలన యీ దవాఖానా సుమారు పది సంవత్సరముల నుంచి కలకత్తా డాక్టరని నైజాంలో ఖ్యాతిజెందిన కవిరాజ్, టి ఆర్ శర్మ బి ఏ ఎం డి ఇ సి యెల్ యెస్ సి డి వారిచే స్థాపించబడినది. వారు ఆయుర్వేద, యునానీ, అలోపతీ, హోమియోపతీ, ఆహారు, ఫకీరీ, సుషేణ మున్నగు సకల వైద్య శాస్త్ర ప్రవీణులనియు పురాతన కఠిన ద్వంద్వ వ్యాధులనేకములను నిర్మూలించిరనియు నందరకూ తెలనేయున్నది. కొల్లాపురం జట్ప్రోలు మున్నగు గ్రామములలో జీవితాశలేని కేసులలో దీసుకున్న అర్వాన్సు రూపాయీలను దైవసాక్షిగా ఖర్చయిన మందుల విలువ తప్ప మిగత రూ॥ 20 లు 50 లు 60 లు కూడా వాపసు జేసినందున "ధర్మము తప్పనివాడు" అను జన వాక్యములు నలుదిశలను వ్యాపించేయున్నవి. ఇట్టి న్యాయమూర్తి దైవభక్తుడు సర్వమత సమ్మతుడైన అనుభవనీయ ఘనవైద్యుడు లభించుట దుర్లభము. ఈ దవాఖానయందు సర్వవ్యాధులకు చికిత్సలును అత్యుత్తమ ఔషధములును సదా దొరకును. వీరిచేత తయారు చేయబడిన మరబత్తులు మురబ్బాలు తెలనూనెలు పడ్లపాకులు మున్నగునవి ఎలెక్ట్రిసిటీ-బిజలీ-లో శోధించి బలపర్చబడిలో కవిఖ్యాతి మైనందున కొందరు నకిలీచేసి మోసపుచ్చుచున్నందున "కవిరాజ్" అను మోహరును జూచి తీసుకోవలెను. ఇచట బీదలకు బికారీలకు ఔషధము ఉచితముగా నివ్వబడును. నిరుపేదల కన్ని చికిత్సలు ధర్మముగా జేయబడును. అత్యంత నిరుపేదలకు పథ్య పానములు కూడ జరుపబడును. ధర్మమే జయతి-శ్రీ బదరీ నారాయణ సహాయం.

బొంబాయిలో తుపాకుల కాల్పులు: హర్తాళము

పూర్ణస్వాతంత్ర్య తీర్మాన వార్షికోత్సవము

బొంబాయిలో అర్ధరాత్రివేళ

పలు స్థలములలో సభలు జరిగెను.

పోలీసువారి తుపాకుల ప్రేల్పుడు.

లాఠీప్రయోగించిరి

౧౭౫ మందికి గాయములు తగులుట

గత డిసెంబరులో లాహోరులో జరిగిన కాంగ్రెసు మహాసభలో సంపూర్ణస్వాతంత్ర్య తీర్మానము ఆమోదింపబడినందున అందులకు మొదటి వార్షికోత్సవమును డిసెంబరు 3౧ తేది రాత్రి 12 గంటలకు బొంబాయిలో జరుపవలెనని కాంగ్రెసువారు అన్ని భాగములలోను ఏర్పాటులు చేసి నగరమంతట ప్రకటించిరి. ౫౦ స్థలములలో సభలకు ఏర్పాటులు చేసిరి. చౌపాటిలో ప్రధానసభ జరుగవలెననియు అచట అధ్యక్షుడు మున్షీగారు ఉపన్యసించవలెననియు అందు తెలిపిరి.

పోలీసువారి ఏర్పాట్లు

ఈవార్త పోలీసువారికి తెలియగానే యీసభలను నిరోధించుటకు పోలీసువారుకూడ గొప్ప ప్రయత్నమును చేసిరి. నగరమంతట దన్నిచోట్లకును సైనికదళములను పోలీసుదళములను పంపించిరి. ఉద్యోగులందరు ఉన్నారు. వీరిలో 150 మంది సైనికులు చౌపాటికి వెళ్లి సముద్రపుతీరమున కాచుకొనిరి. లాఠీలను ధరించిన 250 మంది పోలీసు కనిస్టేబులును, 35 మంది ఆఫీసరులునుగూడ అచటికి వెళ్లిరి. చంద్రుడు బాగుగా వెలుగుచుండెను. అప్పుడు సుమారు 2,000 మంది ప్రజలు చౌపాటీ సమావేశమునకు వచ్చిరి. ఢిల్లీ ప్రాంతము లకు పోయెడి దారిలో భారతీయ సైనికులను నిలిపి పోలీసు ప్రధాన కార్యాలయమువద్ద మరికొన్ని సైనికదళముల నుంచిరి. సిటీ మేజస్ట్రేటులను చీఫ్‌ప్రెసిడెన్సీ మేజస్ట్రేటులందరినికూడ ప్రత్యేకముగా పిలువనంపిరి.

పోలీసువారి లాఠీప్రయోగము

12 గంటలు కాకపూర్వమే అన్ని ప్రదేశములలోను ప్రజలు నిండిపోయిరి. అన్నిచోట్లను పోలీసువారు లాఠీలుపయోగించి వారినందరినికూడ వెడల గొట్టిరి. ప్రజలు కదలక నిలిచిపోయినను పోలీసువారును సైనికులును కదలలేదు. పోలీసువారులాఠీలను ఉపయోగించుటవలన సుమారు 60 మందికి దెబ్బలుతగిలినవి. వారిలో 10 మందికి బలమైన దెబ్బలు తగిలినవి. వారికందరికి వైద్యశాలకు గొనిపోయిరి.

పోలీసువారి తుపాకుల కాల్పులు

రాత్రి 2 గంటలకు కాల్బాదేవి రోడ్డువద్ద కాంగ్రెసుకార్యకర్తలు పైనుండి మేడమీదనుండి ప్రక్కన స్థలమువద్ద గుంపుగానుండి ప్రజలు వేరై అచట నుండి పోలీసువారిపైని రాళ్లు విసరిరి. అందువలన 15 మంది కనిస్టేబులకును యిద్దరు సార్జెంటులకును దెబ్బలు తగిలినవి. అంతట పోలీసువారు మొదట

స్థానిక వార్తలు

వ్యవసాయమార్కెట్టు చట్టము

ఈ చట్టము నిజాంప్రభువుగారిచే గతవారములో అంగీకరింపబడినది. దీని నిబంధనలు వ్యవసాయ, పరిశ్రమ శాఖల కార్యదర్శులగు కాశెన్నగారి ఆలోచనయందున్నవి.

(ఎచ్ ఎ

నూతన సంవత్సర బిరుదములు

నూతన సంవత్సరారంభ బిరుదములలో నగర పోలీసు కమిషనరులగు రాజాబహాదురు వెంకటరామారెడ్డిగారికి ఓ బి ఇ అను బిరుదము చక్రవర్తిగారిచే ప్రసాదింపబడెను. నిజాం ప్రభుత్వ మున్సిపాలిటీ సూపరింటెండులగు నవాబు కామ్యారు జంగు కు ఖాన్ బహదూరు, నిజాం ప్రభుత్వ ఫాక్టరీల సూపరింటెండులగు ఫిరోజ్ షా దార్జిగారికి “ఖాన్ సాహెబు” బిరుదము లొసగబడినవి

ముయినద్దౌలా క్రికెటు పందెము

ఈ క్రికెటు పందెములో ముయినద్దౌలా ఎలెవెన, విజయనగరము టీ. కలకత్తా కాపిటల్ క్లబ్బు, హైదరాబాదు క్రైండు, ఎలవెన్ వారు పాల్గొననని తెలియుచున్నది. జనవరి 6, 7, 8, తేదీలయం ప్రథమఖేలనముగ లేస్టైగాన ములో హైదరాబాదు కంటైండుకును, కాపిటల్ క్లబ్ కలకత్తాకును జరగును. సెమిఫైనల్ సికిందారాబాదు జింఖానా గ్రౌండునందు 7, 8, 9, తేదులందు ఎలెవన్ టీము ముయినద్దౌలా ఎలెవన్ పాటుకును జరుగును. షష్టకాండులో గెలుపొందినవారు విజయనగరం ఎలెవన్‌తో ౧౧,౧౨

కాల్పిరి దీని పిమ్మట 12 సారులు తుపాకులను కాల్చిరి అందువలన 9 మందికి గాయములు తగిలెనని తెలియుచున్నది.

౧౭౫ గురికి గాయములు తగులుట

డిసెంబరు 31 తేది రాత్రి జరిగిన లాఠీప్రయోగమువలన 175 గురికి గాయములు తగిలినవి. వారిలో 83 గురికి ప్రమాదకరమైన గాయములు 7 గురికి తుపాకి గుండ్లు తగిలినవి, అనిగా గ్రా ము ఆసుపత్రివారు ప్రకటించిరి గుండ్లు తగిలినవారిలో నొకడు జనవరి 1 తేదిన ఆసుపత్రిలో మరిణించెను.

హర్తాళము

డిసెంబరు 31 తేది రాత్రి జరిగిన లాఠీప్రయోగమును నిరసించుచు బొంబాయి నగరమున జనవరి 1 తేది సంపూర్ణ హర్తాళము జరుపబడినది

నూతన సంవత్సర వినోదము

బొంబాయియందు ప్రతి సంవత్సరమువలె నూతన సంవత్సరారంభోత్సవము జరుగలేదు. దీనికి గత దినమునాటి అశాంతియే కారణము.

౧౩, తేదులందు జింఖానాగ్రౌండునందు జరుగును. ఫైనల్ 15, 16, 17, 18, తేదుల జరుగును

శాసనసభ సమావేశము

ఇచటి శిశుసంరక్షణ సొసైటీలో ౧౪ సంవత్సరములలోపు బాలికలతో సంగమించుట శిక్షార్హమని చేర్చుటకు పండిత కేశవరావుగారు శాసనసభలో తీర్మాన మొనర్చిరి. దీనిని గూర్చి ప్రజాభిప్రాయము గైకొనుటకు ఉపసంఘము నియమింపబడినది. ఈ సంఘసమావేశము జనవరి 18 వ తేది (ఇస్ఫందార ౧౪)నాడు జరుగును

నిన్న ఉదయము ౮ వ బటాలియన్ ౮ వ పంజాబు రెజిమెంటుయొక్క రిహార్సల్ సికిందారాబాదు బ్రిగేడు గ్రౌండునందు జరిగెను. ఈసమయమున గౌరవనీయులగు రెసిడెంటుగారును, వారి కార్యదర్శులగు ల్యాంగ్ డబ్ల్యు. ఎఫ్ వెబ్బుగారును వచ్చియుండిరి

(ఎచ్ ఎ

ప్లేగువ్యాధి

హైదరాబాదునగరమున బహిర్ముఖ ౨౧ వ తేదిన ప్లేగువ్యాధిచే ౬ గురు వ్యాధిగ్రస్తులై ౧ గురు మరణించిరి. వ్యాధి ప్రారంభమునుండి నేటివరకు ౧౧౦ మంది వ్యాధిగ్రస్తులై ౭౭ మంది మరణించియున్నారు. హైదరాబాదు ౧౧౬౨౨ గురున్నారు. గోషామహలు కన్న ఈ పరిస్థితి తక్కువ ప్రజలమధ్య నున్నది

మరి వివయిక అధికారములగూర్చిన సభ

కేవల (ఆహారము, సాయంత్రము ౬౪ గంటలకు పానుపాహి అఘోర్నాథ్ దివాన్ దేవిడీసమీపమున) యందు నవాబు బహాదురు మార్జంగ్ బహాదురు యొక్క అధ్యక్షత వహింపబడును. నూర్చి ప్రభుత్వమువారికి విన్నవించుటకు సభ జరుగును.

౧ మరి ఆంధ్ర యుద్యోగముల ప్రభుత్వము వా స్థిరపరచినందున కృతజ్ఞత తెలుపుట

౨ అన్ని పాఠశాలలలో మతవిద్య నేర్పుట

౩ బహిరంగ స్థల యొక్కయు, బాలికా పాఠశాలల యొక్కయు, గస్తీల ప్రకారము అమలు జరుపుట

సనాతన ధర్మీయులకు విన్నపము

మలకపేట నుండి ఆర్ కృష్ణస్వామి నాయుడుగారిట్లు వ్రాయుచున్నారు,

కొందఱు నా ప్రియమైన సోదరులు శారదా చట్టము అమలులో నుంచిన బాలికలకు ౧౪ సంవత్సరముల పిమ్మట వివాహము చేయవలెనని వచ్చుననియు ఇందువలనన్నియో ఇక్కట్టు సంభవించుననియు అనెడివారు అట్టి సోదరులకే వితంతూద్వాహ శాసనము వచ్చుచు రాగ దీనినికూడ శాసనముచేయరాదని వాదించుచున్నారు ఇదివాలవిచారణీయము మహాశయులారా! నాయకులారా! వితంతువుల ఆహాకారము మీకు వినవచ్చుటలేదా! మీరు వివాహము గూర్చి అంగీకరించకున్న ఇతర కేవలములోనది యున్న వీరిసంఖ్య కోట్లలోనది యగును దురాచారము వ్యాపించును కనుక మహాశయులారా! మీరీవిషయమున బాగుగ నాలోచించి వితంతూద్వాహమును అంగీకరించ గలరని ప్రార్థించుచున్నాను .

గోలకొండపత్రిక
ప్రమోదూతనామసం॥ర పుష్య శు॥౧౪
శనివారము

గతాగతములు

జనవరి ౧ వ తేది నుండి బ్రిటిషు సామ్రాజ్య మంతటికిని నూతన సంవత్సర మారంభ మయ్యెను. సంవత్సరారంభమున గతాగతముల గూర్చియు, భావిభాగ్యోదయము గూర్చియు, అవలోకన మొనర్చుట యాచారము. ఈ దృష్టిని పరిశీలించి చూచిన గతాగతముల గూర్చి అభివృద్ధియే గన్పట్టుచున్నది. ఈ కాలమున స్టేటు రైల్వేలో బడాను రైల్వే పరిపాలనము స్వక్రమ పద్ధతులపై జరిగెను. దేశము యొక్క ఆర్థిక సంపద అభివృద్ధి నొందించుటకు నూతన ప్రాజెక్టుల నిర్మాణమును గూర్చి ఆలోచనలు జరిగినవి. ఉన్నతమైన నిజాంసాగరు ప్రాజెక్టు పని పూర్తియైనది. వ్యవసాయాభివృద్ధి గనుటకుగాను ఖరీదుగా భూములను సేకరించుట స్థాపించబడెను. ఆధునిక పద్ధతులపై కర్మాగారములు నడుపుటకై ఫ్యాక్టరీ చట్టము చేయబడినది. ఈ నగరమున ఫ్యాక్టరీలున్న మొకేచోట నుండుటకు గాను స్థలము నిర్ణయింప బడినది. దేశాభివృద్ధికై ఇట్టి యేర్పాట్లు జేయుచున్న కాలిన్సుగారెంతయు ప్రశంసనీయులు.

నిజాం లో విద్యాభిమానము, దేశాభిమానము హెచ్చుచున్నదని జోగిపేటయందు జరిగిన ప్రథమాంధ్ర మహాసభ యందు పొడగట్టిన అభివృద్ధి యటకెన్ని ప్రయత్నములు చేయుచున్నారో తెలుపుటకు నిదర్శనము గనుచున్నది. సాంఘిక విషయములలో కూడ ప్రజలు ఇతర రాష్ట్రముల వారితో సరిసమానముగ నుండుటకెట్లు ప్రయత్నించుచున్నారో తెలిసికొనుటకు పండిత కేశవరావుగారు శాసన సభయందు ప్రవేశపెట్టిన విత్తశాసనములే తార్కాణములు. ఈ సంవత్సరములోనే రాజప్రతినిధులగు ఇర్విన్ ప్రభువుగారును, పూర్వ భారత సైన్యాధిపతులగు సర్ బర్డువుడ్ గారును, పూర్వపు రాజప్రతినిధులగు హార్డింగు ప్రభువుగారును, ఈ రాష్ట్రమునకు విచ్చేసి రాష్ట్రమున జరుగుచున్న అభివృద్ధిని ప్రశంసించిరి. ఇంతవరకు జరిగిన పేలనముల వలనను, ముందు జరుగు మొయిన్‌ద్దౌలా క్రికెటు కప్పుదెమ వలనను, ఏనా ప్రపంచమున నీ రాష్ట్రము యెంత మాత్రము వెనుకబడి యుండలేదని తలంచుటకు వీలగుచున్నది. ప్రజల వాక్స్వాతంత్ర్య మరికట బడుటచే దేశమున దుష్ప్రబోధము కలుగుటకు వీలు లేకుండ, ఇటీవల వ్రక్నీ థియేటరులో జరిగిన ప్రచండ సభా తీర్మానములు దయామయులగు ప్రభుత్వము వారంగీకరించెదరని ప్రజలభిప్రాయ పడుచున్నారు. బెరారు రాష్ట్రము మహాఘనత వహించిన శ్రీ నిజాం ప్రభువుగారి కొసంబడు సూచనలు గలవు

నిజాంరాష్ట్ర పరిస్థితులు అభివృద్ధి సూచకములుగ నుండ బ్రిటిషు ఇండియా స్థితిగతులెట్లుండెనో పరిశీలింతము. గత సంవత్సరము డిసెంబరు ౩౧ వ తేది అర్ధరాత్రి వేళ లాహోరు నగరమున స్వాతంత్ర్య రణభేరి మ్రోగింప బడెను. ఆ నినాదము భారత దేశమంతటను వ్యాపించి ప్రజలను సత్యాగ్రహమునకు పురికొల్పెను. నిషేధ లవణము జేసిరనియు, అటవీ చట్టము నుల్లంఘించిరనియు, వేలకొలది భారతీయులు నిర్బంధింప బడిరి. నాయకు లందరును కృష్ణజన్మస్థానములో నుంచబడిరి. ప్రజలలో నుద్భవించిన నీ స్వాతంత్ర్యేచ్ఛను నిరోధించుటకు గాను ఇర్విన్ ప్రభువు పదకొండు ఆర్డినెన్సుల నమలులో నుంచెను. పోలీసు వారి లాఠీప్రయోగము వలనను, తుపాకుల కాల్పుల చేతను, గాయములు పొందిన వారి లెక్కలకు బలిమైన వారెందరో గలరు. వ్యాపారమాగ్గంభించి పోయినది. వర్తకులారిక్త హస్తులైరి. వ్యవసాయకులు వ్యసనముల పాలైరి. నవ సంవత్సరారంభమున రౌండుటేబిల్ సభ వలన భారతీయుల కోర్కెలు కొన్ని నెరవేరునను కోరుకను యాశ కొండంతకైనను యుండెను. కాని సంవత్సరాంతమున సభా చర్యలు నిరాశ గొల్పుచున్నవి

లి రాజకీయవేత్తలును, తత్వవేత్తలును, హిందూదేశ పరిణామమును ఆతురతతో నిరీక్షించుచున్నారు. యూరోపు మహాసంగ్రామము ముగిసినప్పటి నుండి పలువురికి యుద్ధములనిన విసుగుజనించెను. కనుకనే నానారాష్ట్రసమితిద్వార ప్రపంచమునందు శాంతినెలకొల్పుటకై ప్రయత్నింపబడుచున్నది. దీనికి ఆయుధవిసర్జనమునకును, నౌకాదళ తగ్గుదలకును, సూచనలు చేయబడుచున్నవి. దీనికై నానాజాతిసభలు జరుగుచున్నను యూరోపుఖండమునందలి వివిధజాతులు స్వార్థత్యాగమునకు పూనుకొనకుందున ఇంతవరకు జరిగిన ఒడంబడికలైనను, ఆచరణకు వచ్చుటలేదు. కనుక గాంధీమహాత్ముడు సత్యము, స్వార్థత్యాగము, అహింస, ఈ మూడు యుక్క్రుష ధర్మములతో కూడికొనిన సిద్ధాంతమును భారతీయులకుపదేశించెను. దీనిచే కలిగిన విజయము గతసంవత్సరము ప్రకటించెను. ఈ సిద్ధాంతమునకు సంపూర్ణముగ జయము కలుగుటకు పరమేశ్వరుడు తోడ్పడుగాక!



శ్రీయుత

రాజా వెంకట రామారెడ్డి బహదూరు

కొత్వాలుగారికి

ఓ. బి. ఇ O. B. E

బిరుదమిచ్చుట

శ్రీయుత రాజ బహద్దరు వేంకటరామారెడ్డి గారికి నూతన సంవత్సర బిరుదములలో చక్రవర్తులగు జార్జి సార్వభౌములచే ఓ బి ఇ బిరుద మొసగబడినది. ఇది మాకు అత్యంతసంతోషమైనది. శ్రీవారిని వారికీయబడిన గౌరవమును గుర్తించి మేము వారి నభినందించుచున్నాము

నూతన వత్సరము ఇంకను విశేషములతో కూడుకొనినది. బొంబాయి నగరములో జనవరి ౧ వ తేదిన యూనియన్ జాకు పతాకమునకు వందనము సమర్పించుటకై పేల్చబడిన తుపాకులు గల దిన మధ్యరాత్రి వేళయే జనసమూహముపై కాల్చి పెక్కుమందికి నూతన సంవత్సరపు బహుమానము లొసగ బడినవి. భారత దేశమునందలి అధికారులకును, అనధికార ప్రముఖులకును, చక్రవర్తిగారు బిరుదము లొసగినట్లు, రక్షకభటశేణి లెక్కలకు కూడ లాఠీల బహుమానము లొసగెను. పక్షపాతమును మాటలేకుండ యెవరికి తగిన సన్మానములు వారికొసగ బడెను.

భారతదేశముయొక్క పరిస్థితులును, మహాత్ముని అహింసా విధానమును, ప్రపంచము నాకర్షించినది. ఈదౌర్జన్యరహిత్య పద్ధతికి తప్పకజయముకలుగుగాక! యని ప్రపంచమునందలి శాంతికాములు ఆశీర్వదించుచున్నారు. వివిధదేశములందలి

వి. వి. గిరిగారు

నిజాంస్టేట్సురైల్వే కార్మిక సంఘాధ్యక్షులును, అఖిలభారత రైల్వే పనివారల సంఘ ప్రధాన కార్యదర్శులు యును నగు వి. వి. గిరిగారు జనవరి 8 వ తేదినాడు విచ్చేయుదురని తెలియుచున్నది. వీరు నైజాంస్టేటు రైల్వే మేనేజింగు డైరెక్టరులగు సి. డబ్ల్యు లాయడుజోన్సుగారితో సంప్రదించి రైల్వేవారల యిక్కట్టులవిషయము చేయబడిన సూచనల గూర్చియు రైల్వే పరిపాలనముగూర్చియు నిజాంస్టేటు రైల్వే కార్మిక సంఘపక్షమున విచారించెదరనియు ఇంజనీరింగు వర్కుషాపులో ప్రబలియున్న అశాంతినిగూర్చ పరిష్కరించెదరనియు తెలియుచున్నది. (ఎచ్. ఎస్.)

ఫరఖానగరు ప్రాంతములో హత్యలు

గ్రామసమాచారములు

సత్యనారాయణ రెడ్డి గారి హత్య

రాయకొల్లు. నవెంబర్ ౨౮.—ఇది మహారాజా బహద్దురు యిలాకా తాలూకా ఫరఖునగరములో గ్రామము. ఇచటి మొఖద్దములగు సత్యనారాయణరెడ్డిగారు నవెంబరు ౨౬ వ తేది బుధవారము సర్కారిపనుల గూర్చి తాలూకా ఫరఖునగరము నకుపోయి, అదేరోజు సాయంత్రము నాలుగున్నర గంటలకు ఈ గ్రామమునకు వచ్చుచుండగ త్రోవలో వీరిని ఎవరో చంపిరని తెలియబడుచున్నది. ఈ వార్త మొఖద్దము గారి వారలు పోలీస్ స్టేషను నకు పోయి తెలిపిరి, పేష్కారి యిలాకా పోలీసువారును, ఖాల్సా యిలాకా సర్కిలువారును హంతకులను పట్టుకొనుటకై ప్రయత్నించుచున్నారని తెలియుచున్నది. (ఎల్.ఎల్)

మంథను

[illegible] జిల్లా [illegible] లోని [illegible] అను గ్రామము నకు [illegible] అతని చెల్లెలును, అడవిలో గొర్రెల మేపు [illegible] వారిని రాళ్లతో కొట్టి చంపిరని తెలియుచున్నది. ఈ హత్యా [illegible] ఇంకను అంత లేదు. (ఎస్ ఎల్)

హనుమంత రెడ్డి గారి విడుదల

(ఒక విలేఖరి)

[illegible] నవత్సరములో జరిగిన మొంగి గ్రామ నివాసులగు శ్రీపురం హనుమంతరెడ్డిగారు ధరకీ [illegible] బంధితులై యావజ్జీవ [illegible] శిక్ష విధింపబడెనుకదా. వారి శిక్ష దినములు [illegible] తేదిక పూర్తి యగుటచే అలీపురము క్యాంపు జేలునుండి విడుదల చేయబడిరి. వీరు స్వగ్రామమునకు డిసెంబరు ౨ వ తేదిన చేరిరి. [illegible] ఉత్సాహముతో [illegible] గోచరించిరి. [illegible] వీరి [illegible] ఏమిచేయగలరు [illegible] విప్ర [illegible] ధర్మము [illegible] ప్రాణ మర్పించగల [illegible] బహుల చెప్పిరి

ఆలంపూరు వార్తలు

పచ్చి కరువు,

ఈ సంవత్సరము సకాలములో వర్షము కురియక [illegible] కన్ని ధరలు పూర్తిగా లేవు. ధాన్యమంతయు అగ్గువ అయిపోయినది. పన్నులు చెల్లించుటకు రైతులు చాల ఇబ్బంది పడుచున్నారు. ఆ సేతులు తమ భార్యల పోగులనమ్మి కాపురము న్నారు. భూములకై పన్నులు మూడు నాలుగేండ్ల క్రిందట రెండింతలు హెచ్చించినందున రైతులిప్పుడా బాధను అనుభవించుచున్నారు. ఆ సేతులు తమ భూము లమ్ముటకు సిద్ధముగా నున్నారు. కొని కొనువారు లేరు.

కరోడిగిరి

గోదాముటలపై కోటలిపోటున్నట్టు కరోడిగిరి పన్నులు యథావిధిగా పూర్వమువలె విశేషముగా వసూలు చేయబడు చున్నవి. ఈ తాలూకాలో వేరుసెనగ బుడ్డలకి విశేషముగా పండించబడును. ఈ సంవత్సరము ఇంచుమించు ౪ లక్షల మణుగుల బుడ్డలు ఈ తాలూకాలో పండియుండినవనుకొను. గత సంవత్సరము మణుగునకు ౨ (రెండు) రూపాయలు దొరకుచుండెను. ఈ సంవత్సరము ౧౦ (పది) అణాలు మాత్రమే దొరకుచున్నది. అనగా ధర మూడవ భాగము రకు తగ్గినది. గత సంవత్సరము కరోడిగిరివారు బండికి ౫ రూపాయలు తీసుకొనియుండిరి. ఇప్పుడు అంతయే తీసికొందురు. అనగా ఒక బండిపై ౬౫ మణుగులు బుడ్డలు తీసికొపోయిన రెండు రూపాయలు ధరవచ్చును. అందులో కరోడిగిరివారు ౫ రూపాయలు తీసికొందురు. ఈ వ నముచేతనే యీ సంవత్సరము బుడ్డల పంట పూర్తి అయి రెండుమాసములైనను ఇంతవరకు ౪ లక్షల మణుగులలో ౨౦౦౦ మణుగుల బుడ్డలుకూడ అమ్మకము కాలేదు. కరోడిగిరి అధికారులు దయచేసి యీ విషయములో విచారించుకొని యీ బుడ్డలపై కరోడిగిరి యీ సంవత్సరము తీసివేయుట యుక్తము. తక్కిన ధాన్యము కష్టము యదే విధముగా నున్నది. కరోడిగిరివారిదియు గమనించగలరు. ధరలు హెచ్చుగా నుండిన కాలములో కరోడిగిరి యెట్లు హెచ్చించిరో తక్కువగానుండిన కాలములో అట్లే గ్గించుట ధర్మము. అట్లు కరోడిగిరివారు [illegible] తనకు [illegible] తగ్గింపకుండిన పరిస్థితుల ప్రకారమే యిక ముందు సంవత్సరములో నుండిన రైతులందరు దాదాపుగా దివాలా తీయుదురు,

౧౦ వేల దొంగతనము

ఈ తాలూకాలోని పోతులపాటి గ్రామములో ౫౦ వేల రూపాయల (నగదులు నగలు బంగారు) దొంగతనము అయి రెండు నెలలయ్యెను, కొందరు దొంగలు పారిపోయిరి. యింకను దొరకలేదు. కొందరు దొరికినారు కాని వమానముపై ఉన్నారు. పోలీసువారు ఏమి చేయుచున్నారో తెలియదు

ఖూనీ

[illegible] పాటి నివాసులలో నొక కూలివాడు ౩ మాసముల క్రిందట చంపబడెను. ఎవరు చంపిరో తెలియదు. అనుమానముపై దొరికినవారిని కొందరిని పట్టుకొని విచారించినారు. వారిపై ఋజువగు సూచనలు లేవని వినుచున్నాము. పోలీసువారికింకను అసలు దుర్మార్గుడెవ్వరో పత్తాతెలియలేదని అనుచున్నారట.

వివిధవార్తలు

అర్విన్ గారి అభిప్రాయము

రౌండుటేబిలు సభా సమావేశమునందు అర్విన్ గారికి అన్ని సమస్యలు ముఖ్యముగ భావించబడుచున్నదనియు, ఇందు భారతదేశమునకు సంపూర్ణ అధిక స్వాతంత్ర్య మొసంగు టకు ఒడంబడిక జరిగిన ఆ సభవారి సూచనలను భారతీయులా మోదించెదరని గుడినిర్ణయము భారతదేశములో జరుగవలయుననియు తెలిపిరి

సావర్కారుగారి ప్రవాస శిక్ష

రత్నగిరి యందున్న వినాయక దామోదర సావర్కారు గారిపై కలనిర్బంధములు ఇంకను రెండు సంవత్సరములవరకు పొడిగించుటకు వీలులేదని బొంబాయి ప్రభుత్వమువారు తెలిపిరి

[illegible] లో సావర్కారుగారిని ఎరవాడ చెరసాలనుండి విడుదల చేయునప్పుడు ప్రభుత్వామనుమతి లేనిది రత్నగిరి జిల్లా సరిహద్దు దాటిపోగూడదనియు అయిదు సంవత్సరముల వరకు రాజకీయములలో పాల్గొనరాదనియు, షరతులు విధింపబడెను. ఇవి జనవరి నెల ౪ తేదికి ముగియును, అందుచే మరల నిర్బంధము కల్పించబడినది

అఫ్ఘనిస్థానము పరిస్థితులు

అఫ్ఘనులకు నాదిర్షా షాహ్ రాజ ఎంతో సుఖము ప్రముగ నున్నారనియు, అన్ని తెగలవారును మనస్ఫూర్తిగ లేక స్నేహముతో నున్నారనియు, బొంబాయిలో నున్న అఫ్ఘను రాయబారులు ప్రకటించుచున్నారు,

రాజారావుగారు

కాంగ్రెసు కమిటి కార్యదర్శులగు వీర రక్తార్యచేతన,ను తె [illegible] జ్వరముచేతను, బాధపడుచున్నారని తెలియుచున్నది

అస్పృశ్యుల సత్యాగ్రహము

[illegible] సత్యాగ్రహ సమావేశము డిసెంబరు ౨౦ తేదిన జరుగుచుండగ కొన్నిచెందిన [illegible] అస్పృశ్యులు సభా ద్వారము నకి [illegible] సత్యాగ్రహము [illegible] అస్పృశ్యులు ఈ సభలోనికి రానక్కరుండుటయే ఈ సత్యాగ్రహమునకు కారణము. పోలీసువారికి తెలియక వారు వచ్చి [illegible] అస్పృశ్యు [illegible] వారు రానీ కుమర్పు ప్రయత్నించిరి. కాని ఫలించలేదు. నగర మెజిస్ట్రేటు సత్యాగ్రహుల అరెస్టు చేయుటకు ఉత్తరువు గావించెను, ౧౦ మందిని అరెస్టు చేయగ మిగిలినవారు సభాద్వారమునుండి లేచిపోయిరి. [illegible] రోజు [illegible] అస్పృశ్యులు నలుగురు సభాస్థలములోనికి ప్రవేశించుటకు ప్రయత్నించగ పోలీసువారిచే అరెస్టు చేయబడిరి,

మోతీలాలుగారి ఆరోగ్యము

పండిత మోతీలాలుగారు కలకత్తా నగరమునందు [illegible] వైద్యుల [illegible] చికిత్స చేయించుకొనుచున్నారు. వీరికి దినదినము ఆరోగ్యము కలుగుచున్నది

సత్యాగ్రహ వార్తలు

ఎరవాడ జైలు నిరశన వ్రతము

శ్రీ నిరశన వ్రతమునకు కారణము ప్రభుత్వము వారిట్లు ప్రకటించుచున్నారు:—

డిసెంబరు ౧౯ వ తేదీన ఎరవాడ జైలు నందలి ౬౦౦ మంది సత్యాగ్రహ ఖైదీలు భోజనము గైకొనుటకు నిరాకరించిరి. కాని సాయంత్రం రొట్టెమాత్రమే కూరగాయలులేక తినిరి. సుపరింటెండు పోయి విచారించగ కూరగాయలు ఇవ్వ తలచియున్న తాము తినమనియు తమకు ప్రతిసారి ఒకే కాయ కూరలు యున్నవనియు, పచ్చి కూర లవణము లేదనియు, తెలిపిరి. దానిపై వారికి పచ్చి కూరగాయ వేరు వేరు యివ్వబడుననియు, తెలుపబడెను. అదేప్రకారము ఏర్పాట్లు చేయబడెను ఇంకను కూరలు బాగులేవని కొందఱు భోజనము చేయుటకు నిరాకరించిరి డిసెంబరు ౨౨ వ తేదీన భోజనము సహాయకులతో ఇరువురని వంటశాలకు గొంపోయి, వంటలు బాగులేకుండుటకు కారణమేమో చూపుటకు చెప్పబడెను ఇట్లు చూపుటకు వారికి సాధ్యముకాలేదు. పెట్టినభోజనమును గుడిచిరి. నాటి సాయంత్రమునుండియే అందఱు జైలునందు ఒసగబడుచున్న ఆహారము పూర్తిగ గైకొనుచున్నారు.

సూరతు శిక్షలు

జలాల్పూరు గ్రామవాసులగు వినాయక రావు ఆప్టేగారికి జవహార దినమునాడు సభ సమావేశ పరచినందున ఐ. పి. సి ౧౧౭ సెక్షను, ఈ పూచట్టము ౪౭ సెక్షను ప్రకారము ౬ నెలల కఠిన శిక్ష విధింపబడినది పై ఆప్టేగారి భార్యయగు శాంతాబాయి గారు ధర్మ కేసు తీర్పువినుటకు వచ్చియుండెను జలాల్పూరు తాలూకాలోని నొక గ్రామమున సభ జరిగెననియు, ఉప్పు తయారుచేసెననియు, కోర్టునందే అరెస్టు చేయబడెను

గాంధీ టోపీలు అధికారులచర్య

పిళ్లా యుద్ధమును నడుపుతూ ... పాండేగా రిటీవల విడుదల చేయబడిరి వారు గుజరాతు (లాహోరు) జిల్లాజైలులో డిసెంబరు ౧౯ వ తేదీన గాంధీటోపి యుదంతమిట్లు తెలిపెను —

రాజకీయ ఖైదీలందరును గాంధీ టోపీలను తీసివేయవలయునని జైలు అధికారి ఆజ్ఞాపించెను ఇట్లుచేయుటకు ఖైదీలు నిరాకరించగ వారిని గదులలోనికిత్రోలి బీగము వేసిరి. జైలుసూపరింటెండెంటు ఆజ్ఞానుసారము జైలు అలారంగంట కొట్టబడెను అంత సిటీపోలీసువారువచ్చి జైలు నలువైపుల నిలిచిరి ఒక పోలీసు అధికారి జైలులోనికి వచ్చి వార్డరులతో సహాయమున ఖైదీల నెత్తుల నుండి బలవంతముగ గాంధీటోపీలను లాగివేసెను.

ఇనాములు జప్తు చేయబడునా?

కర్నాటక నియంతలగు గంగాధరరావు దేశపాండ్యాగారికి వారు అక్రమ ఆక్రమణములో పాల్గొనుచున్నందున వారి యినాము భూములు జప్తు చేయరాదో కారణము తెలుపుటకు బెల్గాం కలెక్టరు నవంబరు నెలలో నోటీసు యిచ్చియుండిరి అప్పుడు ఈ విషయమునుగూర్చి విచారణ చేయుటకు డిసెంబరు ౨౨ వ తేదీనాటికి వాయిదా వేయబడెను. దేశపాండ్యగారి ఇనాములు జప్తు చేయుట కెట్టి కారణములు లేవని వ్రాతమూలకముగ జవాబునిచ్చిరి ప్రభుత్వ న్యాయవాదియొక్కయు దేశపాండ్యాగారి న్యాయవాదియొక్కయు వాదప్రతివాదములు వినినపిమ్మట కలెక్టరీ విషయమును గూర్చి తుది ఆజ్ఞ గైకొనుటకై పై అధికారులకు వ్రాసిరి. దేశపాండ్యాగారు యున్నిమోవేల ఆదాయము వచ్చుచున్న ఇనాముల ప్రజాహిత సంస్థలకు ట్రస్టుగా నిచ్చినట్లు తెలియుచున్నది

హార్డీకరుగారి అరెస్టు

హిందూస్థానీ సేవాదళము అధ్యక్షులగు ఎన్. ఎస్. హార్డీకరుగారు డిసెంబరు ౨౧ తేదీన హుబ్లి (కర్నాటకము) లో అరెస్టుచేయబడిరి. వీరిని బొంబాయి గొని తెచ్చిరి. గత సంవత్సరము డిసెంబరు నెలలో పోలీసువారు హిందూస్థానీ సేవాదళ క్యాంపుపై దాడి వెడలి ౨౫ మంది వాలంటీర్లను అరెస్టుచేసి యుండిరి. ఆనాటినుండి హార్డీకరు గారిపై అరెస్టు వారెంటు నున్నది

కమలా నెహ్రూ అరెస్టు

పండిత జవాహర్లాలు సతీతిలకమగు కమలా నెహ్రూగారు అలహాబాదు నందు జనవరి ౧ తేదీన క్రిమినల్ లా సవరణ చట్టముక్రింద అరెస్టు చేయబడిరి. వీరి విచారణనేడు జరుగునని తలంపబడు చున్నది.

కస్తూరిబాయి ప్రబోధము

శ్రీమతి కస్తూరిబాయి గాంధిగారు బోర్సదు (గుజరాతు) తాలూకా గ్రామములలో పర్యటనము చేయుచున్నారు. భూమిశిస్తు చెల్లించకుండుటచే భూములు పోగొట్టుకొని యున్న రైతులకు వీరు అన్ని కష్టములు సహించ వలయుననియు, మనము చేసిన త్యాగము వలననే స్వరాజ్యము లభించునని తెలిపిరి.

భారత సైన్యాధిపతి

—

సర్ ఫిలిప్ చెట్వుడ్ గారు జాతీయపతాక వందనోత్సవము సలిపిరి

—

గురువారమునాడు సాయంత్రము ఢిల్లీకి బయలుదేరిరి

—

ఆగమనము

హిజ్ ఎక్సలెన్సీ సర్ ఫిలిప్ చెట్వుడుగారు బెంగళూరినుండి బహిమార్చి ౨౬ తేదీన ప్రత్యేక రైలుబండిలో రాత్రి ౮—౩౦ గంటలకు బేగంపేట స్టేషనుకు వచ్చిరి దక్కను జిల్లా కమాండరులగు మేజరు జనరల్ ఎచ్. ఇ. అప్ హామ్ సైనిక సి బి సి ఎం జి డి ఎస్. ఒ. గారును రెసిడెంటుగారి కార్యదర్శులగు కాప్టెన్ డబ్లు. ఎఫ్ వెబ్బుగారును, వీరికి స్వాగతమొసగిరి. అనంతరము జెనరల్ ఆఫీసరు కమాండింగు రైల్వేస్టేషం టులగు ఎచ్ డబ్లు జర్మైనగారిని యుపకరించిరి. తరువాత వీరు సైన్యశాఖ సహాయకార్యదర్శియు, జెనరల్ ఆఫీసరు కమాండింగును కలిసి బొల్లారము రెసిడెన్సీకి మోటారు నెక్కిపోయిరి.

సైనికగుర్తుల నొసగుట

బహిమార్చి ౨౭ తేదీన ఉదయము ౧౦-౪౫ గంటలకు సర్ ఫిలిప్ చెట్వుడుగారు 3 వ బటా లియను ౧౬ వ పంజాబు రెజిమెంటుకు వారి యొక్క నూతనంపు సైన్యపు గురుతుల(Colours) నొసగిరి. ఈ సందర్భమున రెసిడెంటు దంపతులును ఉపస్థితులైరి శ్రీ ... సైన్యాధికారులును వచ్చియుండిరి. సర్ ఫిలిప్ చెట్వుడ్ గారు ... పతాకము ఇవ్వబడెను ... రెజిమెంటువారు వందనము సమర్పించిరి. ప్రస్తావము తరువాత సైన్యాధిపతిగారీ రెజిమెంటు ౧౭౫౮ వ సంవత్సరమునుండి ౧౮౬౯ వ సం॥ వరకు బర్మా దేశమున ... తూర్పు ఆఫ్రికా మహాయుద్ధము ఫ్రాన్సు మహా సంగ్రామమున్ను మున్నగు యుద్ధములలో వారిక సేవయనుగ నిట్లు పనిచేసెనో వివరించెను. ఈ సన్మానమునకు ప్రతి కృతజ్ఞతగా ఈ సైన్యము యొక్క కమాండరు మేజరు ... గారు కృతజ్ఞతాభివందనము లర్పించిరి

(ఎచ్. ఎ.)

నూతన వత్సర పేరేడు

గురువారమునుదయము తొమ్మిదిగంటలకు సికింద్రాబాదు పెరేడు గ్రౌండునందు విక్టోరియా మహారాజ్ఞి భారతదేశ చక్రవర్తిని బిరుదము వహించిన దినముగుటచే సికింద్రాబాదునందున్న బ్రిటిష్ సైనిక దళములు గుమిగూడెను భారత సైన్యాధిపతిగారు, దక్కను జిల్లా కమాండరు మున్నగు వారితో తన సహాయులతో వచ్చి సైనిక దళముల నన్నిటిని పరీక్షించిరి. అనంతరము ౧౧ గంటలకు యూనియను జాకు పతాక మెగురవేయబడెను. మూడుసార్లు ఫిరంగులును, తుపాకులును ప్రేల్చుచు, పతాకమునకు వందనము సమర్పించబడెను. తరువాత సైనిక దళములు క్రమముగావచ్చి భారత సైన్యాధిపతి గారికి వందనము లర్పించెను. ఈ సందర్భమున రెసిడెన్సి అధికారులును, నిజాం ప్రభుత్వాధికారులును, అనధికార ప్రముఖులును, వచ్చియుండిరి వారిలో గౌరవనీయులగు రెసిడెంటుగారును మహారాజా బహద్దురు, నవాబు సాలార్జంగ్ బహద్దురు, నవాబు ఒహిరాము ద్దౌలా బహద్దురు నవాబు వలిఉద్దౌలా బహద్దురు, నవాబు ఉత్తు ద్దౌలా బహద్దరు, నవాబు ఫఖరు యార్ జంగ్ బహద్దురు, అక్బర్ యార్జంగ్ బహద్దురు, రాజా బహద్దురు వెంకట్రామారెడ్డి కొత్వాలుగారు, రాజా జగన్మోహనలాలుగారు, న్యాయమూర్తి విశ్వేశ్వర నాథుగారు, రా. బ. సామల వేంకటరెడ్డిగారు రాజా ప్రతాప గిర్జిగారు, దీ. బ. సేతులక్ష్మీ నారాయణగారు, ముఖ్యులు. ఈ పెరేడోత్సవము ౧౦ గంటలకు సమాప్తమయ్యెను.

(మా ప్రత్యేక ప్రతినిధి)

నిర్గమనము

గురువారమునాడు సాయంత్రము ౫-౩౫ గంటలకు భారత సైన్యాధిపతులగు హిజ్ ఎక్సలెన్సీ సర్ ఫిలిప్ చెట్వుడు ఢిల్లీ మార్గముగా ఢిల్లీ వెడలిరి. వీరిని దక్కను డిస్ట్రిక్టు కమాండరులగు మేజరు ఎచ్. ఇ. అప్హామ్ ... సైన్యాధికారులున్న, ఎచ్. డబ్లు. ... పరిటెంటుగారును, స్టేషనుకు వచ్చి సాగనంపిరి. ... పోవుచుండగ సైన్యాధిపతిగారు [illegible] కరస్పర్శనము చేసిరి.

([illegible])

గ్రంథ విమర్శనము

నిజాం రాష్ట్ర ప్రథమాంధ్ర మహాసభా నివేదిక

ప్రకాశకులు నిజాం రాష్ట్రాంధ్ర జన కేంద్ర సంఘ కార్యదర్శులు పైజ రాయలు ౭౨ పేజీలు వెలతెలియదు ఆంధ్రజన కేంద్ర సంఘము, “ఆంధ్రకుటీరము” రెసిడెన్సి బజారు హైదరాబాదు

ఇది పది మాసముల క్రింద మెదకు జిల్లాలోని జోగిపేటయందు జరిగిన ప్రథమాంధ్ర మహాసభా నివేదిక ఇది మహాసభను జరుపుటకై మన ప్రభుత్వమువారితో జరిగిన ఉత్తర ప్రత్యుత్తరములును సభ ఒక్కప్రదముగ జరుగుటకై చేసిన ప్రయత్నములును సానుభూతి లేఖలును అధ్యక్షోపన్యాసములును సభాచర్యలును ఆదాయ వ్యయ పట్టికయును, గలవు మహాసభాధ్యక్షుల యొక్కయు కార్యదర్శులు బహుళ సుతు వామన రామచంద్రనాయక మాడపాటి హనుమంతరావు లాల్జీ, మేఘజీ, కేంద్రసంఘ ప్రచారకులగు ఉన్నవ వేంకటరామయ్య గార్లయొక్కయు, చిత్రపటములు కూడ నున్నవి. మొత్తముపై ఈ నివేదిక సర్వాంగ సుందరముగ ప్రకటించిన కేంద్రసంఘ కార్యదర్శులు ఎంతయు ప్రశంసనీయులు. జోగిపేటలో జరిగిన ప్రథమాంధ్ర మహాసభయందు పాల్గొనజాలని వారికిని ఆంధ్రోద్యమ తత్త్వము తెలియగోరు వారికిని ఇది చాల సహాయకారిగ నుండగలదు ఈ పుస్తకమునుండి అందరు లాభము పొందుటకుగాను దీని వెల చాలకనిష్ఠముగ నిర్ణయించబడినది కనుక అంధ్రులందరు దీని నుండి లాభము పొందెదరు గాక!

శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయ నివేదిక

ఈ యాంధ్రభాషా నిలయము యొక్క ఇరువది తొమ్మిదవ కార్యనివేదిక ఇది ౧౯౨౮-౧౯౨౯ నుండి ౧౯౨౯-౧౯౩౦ వరకుగల సంవత్సరమున ౧౫ బహిరంగ సభలు జరిగినవి. సంవత్సరాంతమున ౩౧౦ పుస్తకములుండెను. ౧౯ క్రొత్త సభ్యులు చేరిరి, ౧౧౯ గురు చాలించుకొనుటచే సంవత్సరాంతమున ౫౩౦ మంది యుండిరి. నివేదిక కాలమున చర్చించిన గ్రంథములు ౫౫౦. మొత్తము ౧౧౫ గురు పుస్తకములు చదివిరి. చదివిన గ్రంథముల సంఖ్య ౫౩౭౨. నివేదికా కాలమున ఆదాయము రు ౧౫౩౭-౧౫-౧ లు. గత సంవత్సర నిలువ రు ౧౫౭౭-౯-౦ తో మొత్తము రు ౫౧౧౦-౯-౧ లు. వ్యయము రు ౭౩౭౪-౯-౧౦ లు. సంవత్సరాంతమున నిలువ రు ౫౦౦౭-౯-౩ లు. నిజాం రాష్ట్రములో మొదట స్థాపింపబడిన ఈ యాంధ్రభాషా నిలయ పరిస్థితులు అభివృద్ధికరములుగ నున్నందులకు భాషా నిలయ కార్యనిర్వాహకులెంతయు ప్రశంసనీయులు.

—

పత్రికా పరిచయము

—

నాందేడు గజెట్ — ఉరుదూ వార పత్రిక. సంపాదకులు హకీం అన్వర్‌షా. సంవత్సర చందా రు ౫ లు. విలాసము నాందేడు.

ఈ పత్రిక జూలై ౯ వ తేది నుండి ప్రకటింపబడుచున్నది వ్యాసములును వార్తలును దేశాభివృద్ధికరముగను, భాషాభివృద్ధికరముగను నున్నవి నాందేడు జిల్లావారికి యుపయోగకారిగ నుండగలదు.

ఆతంక నిగ్రహ డైరీ — ఈ ౧౯౩౧ సంవత్సరపు డైరీలో ఆతంకనిగ్రహ ఫార్మసీవారి ఔషధములు గూర్చిన వివరములే గాక జనోపయోగకరమగు నితర విషయములు కూడ గలవు చిన్న సైజు గలదు కావలసినవారు పోస్టుఖర్చుల గూర్చి కాలణాల స్టాంపులతో ప్రధాన కార్యాలయము జాంనగరు లేక మద్రాసు, బొంబాయి, మున్నగు నగరములలోని శాఖా కార్యాలయములకు గాని పంపిన ఉచితముగ పంపబడును

—

ఒక పంతులు కావలెను

—

పోస్తు ఫారమువఱకు తెలుగు ఇంగ్లీషు బాగుగా చెప్పగలవారు కావలయును వేతనము నెలకు రు. ౨౦-౦-౦ లు యివ్వగలము బాగుగా చెప్పిన ౨ సంవత్సరములవఱకు ఉంచగలము రాదలచినవారు ఈ దిగువ విలాసమునకు తమ విద్యార్హతలతో సహా దినాంకము ౩౧ లోగా తెలుపగలరు

వేములపల్లి వెంకటకృష్ణయ్యగారు వకీలు
సూర్యాపేట తాలూకా నల్లగొండ జిల్లా

అజ్రా తాలూకా రైతుల కష్టములు

—

భూమి శిస్తు ప్రతిశతి ౧౦ రూపాయలు తగ్గించవలయునని రైతులు కోరుచున్నారు

—

కొల్హాపూరు స్టేటులో ఇచాల్కరంజి యను చిన్న సంస్థానము గలదు ఈ పరిపాలకుడు కొల్హాపూరు మహారాజాగారి సామంతుడు. భూమి శిస్తు హెచ్చింప బడినది కొన్ని నెలల నుండి రైతులలో అసమ్మతి ప్రబలినది గనుక వారమున అజ్రా తాలూకాలోని ౨౭ గ్రామముల రైతులు సుమారు రెండువేల మంది తమ దుస్థితి విన్నవించుకొనుటకు ఇచాల్కరంజి సర్దారు వద్దకు వచ్చి భవనము యెదుట సందడి చేసిరి. కాని సర్దారు గారికి వారిపై కరుణ కలుగలేదు అందుచే వీరు కొల్హాపూరు మహారాజా గారి సముఖమునకు పోయిరి కాని వీరుకూడ నేమి చేయనందున రైతులు తమతమ గ్రామములకు వెడలిపోయిరి ఇప్పుడు భూమి శిస్తు రాబట్టకొనుటకు సంస్థానమువారు ప్రయత్నించుచున్నారట

అధికారుల ప్రయత్నము

రైతు సంఘముల నాయకులను అరెస్టుచేసిన వర నుండి భూమి శిస్తు వసూలగుచున్నదని కొల్హాపురములో వదంతి గలదు. భూస్వాములు శాఖాధికారులు భూమి శిస్తు రాబట్టుకొనుటకు రైతుల ఆస్తిని వశపరచుకొనుచున్నారని తెలియవచ్చుచున్నది. మహారాజాగారు కొల్హాపురమున లేరు. ఈ వ్యవహారమును తామే చక్కబెట్టెదమని దివానుగారు రాజాగారికి తెలిపిరట

దివానుగారి సూచన

దివానులగు రావుసాహెబు భోస్లె, ప్రధాన కార్యదర్శులగు రావుసాహెబు హకీంగార్లు కొల్హాపురము నగరమున కూడిన రైతుల సందర్శించి తమ సర్దారుగారి వద్దకు ప్రతినిధుల పంపుటవలన యెక్కువ లాభము లేదని కొల్హాపూరు మహారాజా గారికి రాయబారము పంపవచ్చుననియు, ఈ లోపల రైతులు కోరుచున్న విషయములను తెలుపుమనియు, దయతో వెళ్ళిపొవలయు ననియు సూచించిరి. దీనికి రైతులు సమ్మతించిరి. ౫౦౦ మంది సంతకములు చేసిరి. కొల్హాపురమునకు వచ్చియుండిన ఈ బీదరైతులకు ఆ పట్టణములోని వర్తకులు భోజనమిడిరి పట్టణమువిడచి కొంతదూరము నడచిన పిమ్మట రైతుల మనస్సు మారిపోయెను వారు తమ యిండ్లకు పోక కొల్హాపురమునందు యుండుటకే నిశ్చయించుకొని బొంబాయిలో నున్న కొల్హాపూరు మహారాజాగారికి తమ కష్టముల గూర్చి తంతి నంపిరి జవాబు రాలేదు

ఇప్పుడు రైతులు భూమి శిస్తు చెల్లించు తారీఖు వాయిదా వేసినంతనే లాభము లేదనియు, ప్రతిశతి ౧౦ రూపాయలు తగ్గించవలయుననియు, కోరుచున్నారు

—

రౌండు టేబిలు సభాముచ్చట్లు

ఎం డబ్లు విల్సన్ గారభిప్రాయ పడినట్లు బ్రిటిషు సామ్రాజ్యవాదులు రౌండుటేబిల్ సభయందు బహిరంగముగ, "మేమింతకు పూర్వము చెప్పలేదా? వీరికి (భారతీయులకు) పరిపాలనాశక్తిలేదు. ఏలయన సాంఘిక విషయములగూర్చి రాజీపడజాలక పోయిరి" అనుచున్నారు.

* * * * *

దీనిచే సాంఘిక వాదుల కెట్టిగుణము కలుగలేదు. కాని ఎల్సన్ గారికి మాత్రము సభావిషయమున నిరుత్సాహము కలిగినది. పూర్వము భారతదేశమునకు స్వపరిపాలనావిధానముండెననియు ఇపుడే అపద్ధతి వెనుక పోవుచున్నదనియు వారు సూచించిరి. కాని నిజమాలోచించిన ఈ సభవారికి స్వపరిపాలన వాంఛ తగ్గిపోవుచున్నదేమోకాని, ప్రజమమాత్రము ముందుకు పోవుచున్నారు.

* * * * *

ఈసభాపలితముగూర్చి నిరుత్సాహపడరాదనుమా! ఏలయన ఇంపీరియల్ ఇన్ స్టిట్యూటునందు ప్రతినిధులగౌరవించుటకు ఎంతో అట్టహాసము చేయబడినది. ఇండియామంత్రిగారును, వారి సతియును, ఇతర బ్రిటిషు ప్రముఖులును, ప్రతినిధులకు సన్మానమొసగిరి. సంస్థానాధిపులకు విందులు జేసిరి. కనుక రౌండుటేబిల్ సభగూర్చి లోపమేమియుండదు!

* * * * *

"రౌండుటేబిల్ సభ ప్రతినిధులు భారతదేశమునకు మరలి రావలయును" అని బొంబాయి పత్రికలు పెద్ద అక్షరములతో వ్రాయుచున్నవి. వారు తప్పక ఇట్లు చేయవలయునని ప్రతిపత్రిక ఇదే కోరుచున్నది. కాని ప్రతినిధులు మాత్రము అట్లు చేయుటలేదు. వారు చేయరుకూడను. ఎందుకనగా వారు చూడవలసిన తమాషాల కపత్రికలిదియేమి వచ్చెదరు.

* * * * *

ఇదిగాక భారత ప్రతినిధులకు లండనునగరమునందన్ని సదుపాయములు కలుగుచున్నవి. వాయువిమానములవలన లండనునగరములో లభించిన వస్తువులుకూడ నష్టము యగుచున్నవి. మొన్ననే తాంబూలము నమలు అభ్యాసముగలవారికి తమలపాకులు, వక్కలు, పంపబడినవి. చూచే అందుకు చిత్రమైన తమాషాలు ఉండుటకు గొప్ప సౌధములు ఆరోగ్యప్రదమైన భోజనము అన్ని లభించుచున్నపుడు అన్నిటలోపముగల ఈ హిందూస్థానమునకు రానేల!

* * * * *

రౌండుటేబిలు సభాసమావేశములు జరుగుచున్నపుడు లండనునగరము పొగమంచుతో క్రమ్ముకొని పోయెనట. కాని క్రిస్మసు సెలవులకై సభను అపుదలచేయుగ వాతావరణము మారిపోయెనట. దీనికి తెరచాటు వ్యవహారములే కారణమా?

* * * * *

లండనునగరమునకు చేరగనే భారతీయ ప్రతినిధుల అభిప్రాయములలో మార్పులు కలిగినవి. ఇవికూడ సాధారణ మార్పులుగావు. అధినివేశప్రతిపత్తికోరుచుండెడి సప్రూ జయకరుగార్లు సమాఖ్యవిధానమునకు దిగిరి. ఇది చాలక సప్రూగారు అబరక్ పార్టినుండి చీలిపోయిరి. కాని భారతదేశమునందు కాంగ్రెసునకు ప్రబల శత్రువుగ నిన్నట్టి మహమ్మదలీగారు కుదెబ్బ లండనునకు చేరగనే స్వాతంత్ర్యతత్పరులగుదురు. ఉద్భవిల్లజొచ్చినది. కాంగ్రెసువారి నిశ్చయములు విచ్చినవి. కాని పుట్టినవాటి పుట్టుగుణములు కొన్ని లేకపోలేదు. వీరు మొన్ననే, "నేను చావకముందు యున్నను హిందువులకును, ముసల్మానులకును, స్నేహము కలిగించుటకు ప్రయత్నించెదను," అని రాయటరు ప్రతినిధికి దెల్పినదానసారముగ వాగ్దానమొసగిరి. ఇప్పుడుబంగాళా సాద్ధక ఒప్పందమును అందువారు ప్రకటించినదేమన "ఏ రాష్ట్రమున హిందువుల సంఖ్య అధికముగనున్న ఆ రాష్ట్రమునవారికి సంపూర్ణాధికారము చెందవలయును. అట్టిరాష్ట్రములలో ముసల్మానులకు సంరక్షణ యొసగవలయును. ఏ రాష్ట్రమునందైనను ముసల్మానులసంఖ్య అధికముగానున్నను లేక హిందువులు ముసల్మానుల సంఖ్యలో దాదాపు సమముగనున్నను, పై ప్రకారము అట్టి రాష్ట్రములో ముసల్మానులకు సంపూర్ణాధికారము చెందవలయును, హిందువులకు సంరక్షణ మొసగవలయును" దీనికి మౌలానాజీమహాశయులేకాని, ఇతర మౌల్వీలేకాని యేమి జవాబు చెప్పెదరో చూడవలయును.

* * * * *

క్రిసుమసు సెలవుల పిమ్మట రౌండుటేబిల్ సభ ఉపసంఘముల సమావేశములు ప్రారంభమయ్యెను. నియోజకాధికారమునుగూర్చిన ఉపసంఘసభయు, పశ్చిమోత్తర సరిహద్దు ఉపసంఘసభయు ఇపుడు జరుగుచున్నవి. నియోజకాధికారము నిర్ణయించుటకు విద్యావిషయమే అర్హతకు మూలకారణముండవలయుననియు, సైన్యములో నుండువారికికూడ వోటింగు అధికారముండవలయుననియు, స్త్రీలకుకూడ ఇట్టి హక్కు ప్రసాదింపవలయుననియు, అధికసంఖ్యాకులుసూచించిరి.

గోలకొండపత్రిక
గ్రాసు బజారు హైదరాబాదు దక్కన్
సంవత్సరము చందా
రు. ౭-౦-౦
అర్ధ ,, ౩-౧౨-౦
విడి పత్రిక ౦-౦-౪

Printed and Published by G Ramakrsna Reddy at Golakonda Power Press, Hyderabad, Dn. Editor K. Barlakishna Redy.